ట్రిబ్యునల్ డేటా అన్ని భాషల్లో అందుబాటులో ఉండాలి

● సంస్కరణల బిల్లుకు టీడీపీ మద్దతు
● రాజ్యసభ సభ్యుడు భాష్యం రామకృష్ణ



రాజ్యసభలో మాట్లాడుతున్న భాష్యం రామకృష్ణ

గుంటూరు, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): జాతీయ ట్రిబ్యునల్ డేటా తెలుగుతో సహా అన్ని ప్రాంతీయ భాషలలో అందుబాటులోకి తీసుకురావాలని రాజ్యసభ సభ్యుడు భాష్యం రామకృష్ణ అన్నారు. రాజ్యసభలో మంగళవారం ఆయన ట్రిబ్యునళ్ల సంస్కరణల బిల్లు- 2026కు టీడీపీ తరపున మద్దతిస్తు న్నట్లు ప్రకటించారు. ట్రిబ్యునళ్లను అనుసంధానించే జాతీయ ట్రిబ్యునళ్ల డేటా గ్రీడ్‌ను కూడా స్వాగతిస్తున్నామన్నారు. ప్రతిపాదిత ఐదుగురు సభ్యుల జాతీయ ట్రిబ్యునళ్ల కమిషన్‌ను కూడా స్వాగతి స్తున్నట్లు చెప్పారు. ఖాళీలను భర్తీ చేయడానికి ప్రతిపాదించిన మూడు నెలల కాల పరిమితి ఎంతో ముఖ్యమైనదన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాంకేతికత ఆధారిత, నిజ సమయ పరిపాలనను నిరంతరం ప్రోత్స హించారన్నారు. కాగా సోమవారం జరిగిన సమావేశంలో సైబర్ నేరాలను అరికట్ట డానికి పటిష్ఠమైన చట్టాలను తీసుకురావాలని ఎంపీ భాష్యం రామకృష్ణ కేంద్రాన్ని కోరారు.

జాతీయస్థాయి చెస్ పోటీలకు భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న జడ్ ఈవో వరలక్ష్మి

గుంటూరు (విద్య), ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): రాషస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు జాతీయస్థాయి చెస్ పోటీలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల జడ్‌ఈవో వరలక్ష్మి మంగళవారం తెలిపారు. ఈ నెల 8, 9 తేదీల్లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి స్కూల్ టీమ్స్ చెస్ చాంపియన్‌షిప్‌లో అండర్ 12 విభాగంలో భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు ఎం.తేజ్ భరత్ రెడ్డి, పి.నాగ తక్షయ్ హార్దిక్, కె.కోవిద్, జి.శర్వానంద్‌రామ్ విశేష ప్రతిభ కనబర్చి మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆమె అభినందించి భవిష్యత్తులో వారు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విజేతలకు భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్‌చైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్‌రామ్ అభినందనలు తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.55 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	132, 141, 152
చికెన్ విత్ స్కిన్(కిలో)	252.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	262.00

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➡ Wanted Lady teachers Qua: Degree, B.Ed. All subjects, Sal: upto 15K DAR AL ARQUAM EM SCHOOL, PONNUR ROAD, OPP. A M COLLEGE, GNT. Cont: 9703968544
AJG-296005

➡ గుంటూరు సిటీలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు, హౌస్‌వైఫ్ 10th పాస్, 50సం॥పై వయస్సు వారు కావలెను. సంప్ర॥ 7036761665.
AJG-296055

➡ శ్రీరామ మెడికల్స్ 4/14 బ్రాడీపేట, గుంటూరు వారికి సీనియర్, జూనియర్ సేల్స్ మెన్ కావలెను. 40 సం. లోపు వయసు గల లోకల్ వారు మాత్రమే. అనుభవాన్ని బట్టి జీతం. సంప్రదించండి : 9849888860
AJG-284970

➡ కొటక్ బ్యాంక్ అనుబంధ సంస్థకు రిటైర్డ్ VRS, స్టేట్, సెంట్రల్ ఎంప్లాయిస్, టీచర్స్, గృహిణులు, లెక్చరర్స్, మార్కెటింగ్, రియల్ ఎస్టేట్ వారు కావలెను. వ: 40 to 65 yrs. ✆ 9885308538
AJB-249

జ్యోతిష్యాలయం

➡ కోయ గురూజీ : ఫోన్ ద్వారా జ్యోతిష్యం ప్రేమ పెళ్లి, విద్య, ఉద్యోగం, వ్యాపారం, భార్యభర్తల గొడవలు, లక్ష్మీ నిలకడ, సంతానం, ఆరోగ్యం, కను దిష్టి, స్త్రీ-పురుష వశీకరణం. ఏ సమస్యకైనా పరిష్కారం. సెల్ : 9177077712.
AJG-296009

అమ్మకము

➡ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వినుకొండ పరిసర ప్రాంతంలో 53 సెం॥ భూమి (కమర్షియల్), 1-80 సెం॥ వ్యవసాయ భూమి పైప్ లైన్ సౌకర్యంతో పక్కా టైటిల్ డీడ్‌తో అమ్మబడును. వివరములకు సెల్ : 9381668109.
AJG-277742

➡ మంగళగిరి ప్రక్కన డోలాస్ నగర్‌లో 80 వేలు విలువ చేసే రెండు కొత్త షెటర్‌లు అలాగే వాటి వెనుక ఉండే ఉడ్‌తో చేసిన రెండు కొత్త బాక్స్‌లు కలిపి 35 వేలకే అమ్మబడును. 90141 55945
AJG-284971

FLAT FOR SALE

➡ లక్ష్మీ నిలయం గేటెడ్ కమ్యూనిటీ శ్యామలానగర్ గుంటూరు లో నూతనంగా నిర్మిస్తున్న ఫేస్ 2 లో 1430 sf.t ఫేస్ వెస్ట్ ఫేస్ 2BHK ఫ్లాట్స్ 55 లక్షలు మాత్రమే సంప్ర 9121286882/81
AJG-284744

అద్దెకు

కమర్షియల్

➡ విజయవాడ ప్రకాశంబ్యారేజ్ నుండి మంగళగిరి మధ్య నులకపేట సెంటర్‌లో AIMS బైపాస్ రోడ్‌కు డైరెక్ట్ 2రోడ్స్ ఉన్న 12 వేల అ.ల గోడౌన్ అద్దె కొరకు ✆ 9290805154
AJB-265

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 91103 23914
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 97048 67908
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

వైసీపీ ఎంపీపీపై హత్యాయత్నం కేసు

● ఎంపీపీ చెన్నకేశవులుకు రిమాండ్ ● మరో ముగ్గురికి కూడా..

తెనాలి క్రైం, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): వైసీపీ లీగల్ సెల్ సభ్యుడు, న్యాయవాది షేక్ ఖాదర్ హుస్సేన్‌పై హత్యాయత్నం, దాడి కేసులో నిందితుడు వైసీపీ ఎంపీపీ దర్మరాజుల చెన్నకేశవులుతో పాటు మరో ముగ్గురిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ జనార్ధనరావు వెల్లడించారు. మంగళవారం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు వివరాలను డీఎస్పీ విలేకరులకు వెల్లడించారు. కఠెవరానికి చెందిన న్యాయవాది షేక్ ఖాదర్ హుస్సేన్, ఎంపీపీ చెన్నకేశవులుకు మధ్య ద్విచక్ర వాహనం డీ కొనబోయిన ఘటనలో ఈ నెల 9న వివాదం ఏర్పడింది. ఈ క్రమంలో చెన్నకేశవులు లాయర్‌ను బూతులు తిట్టడమే కాకుండా, కాళ్లు నరికి కోర్టు మెట్ల వద్ద అడుక్కునే స్థితికి తీసుకొస్తానని, చంపుతానని బెదిరించాడు. అనంతరం ఆ రోజు రాత్రి తన అనుచరులు, బంధువులు సుమారు 50 మందిని పిలిపించి న్యాయవాది ఇంటి అద్దాలు ధ్వంసం చేసి తలుపులు పగల గొట్టి ఇంట్లోకి ప్రవేశించడానికి ప్రయత్నించాడు. న్యాయవాది భార్య ఇంట్లో గడియ వేసుకోవడంతో ఆ ప్రయత్నాలు ఫలించలేదు. ఇంతలో పెట్రోల్ తీసుకొచ్చి ఇంటిని తగల బెట్టడానికి ప్రయత్నించాడు. లాయర్‌ను ఆయన కుటుంబాన్ని చంపకుండా అక్కడి నుంచి కదలమంటూ టెంటు, కుర్చీలు తెప్పించాడు. అదే సమయంలో ఈ విషయం తెలుసుకున్న తోటి న్యాయవాదులు అక్కడికి చేరుకోవడంతో ఎంపీపీ చెన్నకేశవులు అక్కడి నుంచి వెళ్లిపోయాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు అనంతరం ఎంపీపీ చెన్నకేశవులుతో పాటు శొంఠి అంకమ్మరావు, శొంఠి సాయికుమార్, మదిర కోటేశ్వరరావును మంగళవారం అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. వారిని కోర్టులో హాజరు పరిచగా, న్యాయాధికారి రిమాండ్ విధించారని తెలిపారు. వారితో పాటు మరో 17 మందిని నిందితులుగా గుర్తించామని చెప్పారు. వారిని కూడా త్వరలో అదుపులోకి తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు. సమావేశంలో సీఐ నాయబ్ రసూల్, ఎస్ఐ ఆనంద్, సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జనార్ధనరావు

వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు సన్నద్ధం కావాలి

● కిసాన్‌మేళాలో ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

గుంటూరు సిటీ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులను ఇప్పటి నుంచే సన్నద్ధం చేయాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు సూచించారు. శాస్త్రీయ పరిజ్ఞానం, ఆధునిక సాగు పద్ధతులను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో కిసాన్‌మేళాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. లాంలోని కృష్ణ ఆడిటోరియంలో మంగళవారం జిల్లా వ్యవసాయశాఖ, ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్‌మేళాకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులతో శాస్త్రవేత్తలు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో విజ్ఞాన ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ముళ్ల పూడి పద్మావతి, ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ రామచంద్రరావు, లాం ఫాం ఏడీఆర్ దుర్గాప్రసాద్, ఆత్మ పీడీ వెంకటేశ్వర్లు, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ సత్యనారాయణ, ఆత్మ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ టి.శ్రీనివాసరావు, మార్క్‌ఫెడ్ డీఎం నరసింహారెడ్డి, డీపీఎం రాజకుమారి, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ స్టాల్‌ను పరిశీస్తున్న ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

విద్యుత్ అంతరాయాలపై ఫిర్యాదులు ఉండొద్దు

● ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి

గుంటూరు, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ అంతరాయాలపై ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి.పుల్లారెడ్డి సూచించారు. విజయవాడ కార్పొరేట్ కార్యాలయం నుంచి మంగళవారం సంగడిగుంట విద్యుత్ భవన్‌లోని గుంటూరు సర్కిల్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, విద్యుత్ సేవలపై ప్రజల్లో సంతప్తి శాతం పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవా లన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డైరెక్టర్‌లు ఆవు ల మురళీకృష్ణయాదవ్ (టెక్నికల్), ఎస్.వెంకటే శ్వర్లు (ఫైనాన్స్), టీపీఎస్ఎన్ మూర్తి (ప్రాజక్ట్), గుంటూరు సర్కిల్ ఆపరేషన్ ఎస్ఈ చల్లా రమేశ్, ఇన్‌చార్జి టెక్నికల్ ఈఈ సూర్యప్రకాశ్, ఇన్‌చార్జి ఎస్ఏవో వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జీడీసీసీబీలో 'సహకార లక్ష్మీ' పథకం ప్రారంభం

డిపాజిట్ చెక్కు అందజేసి సహకార లక్ష్మీ పథకాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ మల్లికార్జునరావు, సీఈవో ఫణికుమార్ తదితరులు

గుంటూరు, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (జీడీసీసీబీ) కార్యాలయంలో 'సహకార లక్ష్మీ' పేరుతో 444 రోజుల ప్రత్యేక టర్మ్ డిపాజిట్ పథకాన్ని బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఈ డిపాజిట్ పథకం ద్వారా ఖాతాదారులకు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 8.10 శాతం, ఇతర ఖాతాదారులకు సంవ త్సరానికి 7.60 శాతం వడ్డీ లబ్ధి చేకూరుతుందని చెప్పారు. ఈ ప్రత్యే క డిపాజిట్ పథకం 2026 సెప్టెంబర్ 10వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈవో వీవీఎస్ ఫణికుమార్, ఇతర ఉ న్నతాధికారులు, పరిపాలన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కోల్డ్‌చైన్ నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలి : డీఎంహెచ్‌వో

గుంటూరు మెడికల్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): వ్యాక్సిన్ నాణ్యతను కాపాడటంలో కోల్డ్ చైన్ నిర్వహణ అత్యంత కీలకమని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం డీఎంహెచ్‌వో మీటింగ్ హాల్‌లో పట్టణ గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ఫార్మసీ అధికారులకు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్‌లను నిల్వ ఉంచే ఐఎల్‌ఆర్, డీప్ ఫ్రీజర్, కోల్డ్ బాక్స్, వ్యాక్సిన్ క్యారియర్ తదితర కోల్డ్ చైన్ పరికరాలను సక్రమంగా పనిచేసే స్థితిలో ఉంచాలన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఉష్ణోగ్రతను నమోదు చేయాలన్నారు. ఐఎల్‌ఆర్‌లో వ్యాక్సిన్లను గోడలకు అంటకుండా, గాలి ప్రసరణకు తగినంత స్థలం ఉండేలా ఉం చాలని సూచించారు. వ్యాక్సిన్లను, సంబంధించి, స్టాక్ రిజిస్టర్, ఇండెంట్, ఇష్యూ రికార్డులు సక్రమంగా నిర్వహించా లని డీఎంహెచ్‌వో స్పష్టం చేశారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అన్నపూర్ణ, వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శ్రీవల్లి, రీజనల్ వ్యాక్సిన్ స్టోర్స్ ఫార్మసీ అధికారి రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఒకే రైడ్ రూ.23 లక్షలు

(7వ పేజీ తరువాయి)

నిర్వహణలో చేయి తిరిగి ఈశ్వరరావు రోజుకు మూడుపూటలా మూడు టేబుళ్ళు నిర్వహిస్తాడని తెలిసింది. ఒక్కో టేబుల్‌పై కనీసం 25 మందికి తగ్గకుండా ఉంటారు. ఒక్కొక్కరు బంకిణి కింద ఐదు వేలు నిర్వాహకుడికి ఇవ్వాల్సి ఉంటుంది. ఈ విధంగా రోజుకు రూ.3 లక్షల వరకు ఆయనకు ఆదాయం ఉంటుందని సమాచారం. పేకాటలో డబ్బు పోగొట్టుకున్న వారికి అక్కడికక్కడే లక్షకు ఐదు వేలు వడ్డీ కింద మినహాయించుకుని రూ.95 వేలు చేతిలో పెడతాడు. ఆటలో డబ్బు వచ్చిన వెంటనే ఆయనకు ల క్ష ఇవ్వాల్సి ఉంటుంది. ఒకవేళ పోగొట్టుకుంటే వెంటనే మరో 95 వేలు ఇస్తాడు. ఇలా టేబుల్‌పై అత్యధిక మంది ఈశ్వరరావు వద్ద అప్పు తీసుకున్న వారే ఉంటారు. అక్కడ ఎవరు గెలిచినా ఆ మొత్తం ఈశ్వరరావు అప్పు కింద జమ అవుతూనే ఉంటుంది. ఈ విధంగా ఓ వ్యక్తి అప్పు తీసుకుని అక్కడికక్కడే మూడున్నర లక్షల వరకు వడ్డీ రూపంలో చెల్లించినట్లు తెలిసింది. దీన్ని బట్టి ఈశ్వరరావు వడ్డీల రూపంలోనే కాక డెన్ నుంచి ఏ స్థాయిలో ఆర్జిస్తున్నాడో అర్థం చేసుకోవచ్చు.

టాస్క్‌ఫోర్స్ వరుస దాడులు

తొమ్మిది నెలల క్రితం ఎస్పీ వకుల్ జిందాల్ ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్సు ఇప్పటివరకు 200 దాడులు చేసింది. అందులో కేవలం పేకాట ముఠాలపైనే 80 వరకు దాడులు ఉంటాయి. టాస్క్‌ఫోర్స్ నిరంతరం దాడులతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కొద్దిరోజుల క్రితం వికాస్‌నగర్‌లోని ఓ అతిథి గృహంలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాపై టాస్క్ ఫోర్స్ బృందాలు దాడులు చేసి 12.50 లక్షల నగదు, ఆరు లక్షల ఆన్‌లైన్ లావాదేవీలను సీజ్ చేసింది. చివరకు పేకాడుతూ పట్టుబడిన పోలీసులను సైతం వదలకుండా వారిపై కేసులు పెట్టింది. వైపై అతిథి గృహంలో జరుగుతున్న పేకాటపై టాస్క్‌ఫోర్స్‌కి ఉప్పందగా నిఘా ఉంచి పక్కా సమాచారంతో దాడులు చేసి ఈ ముఠా గుట్టును రట్టుచేసింది.

వేళాంగిణి ఉత్సవాలకు ప్రత్యేకరైళ్లు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): వేళాంగిణి ఉత్సవాలకు చర్లపల్లి-వేళాంగిణి మార్గంలో రెండు ప్రత్యేకరైళ్లను నడుపుతున్నట్లు దక్షిణమధ్యరైల్వే ప్రకటించింది. సెప్టెంబరు 8న ఉదయం 7.40గంటలకు 07127 ప్రత్యేకరైలు చర్లపల్లి నుంచి వేళాంగిణికి, 9న రాత్రి 11గంటలకు 07128 ప్రత్యేకరైలు వేళాంగిణి నుంచి చర్లపల్లికి బయల్దేరుతాయని సీపీఆర్‌వో శ్రీధర్ తెలిపారు. మార్గమధ్యంలో నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల స్టేషన్లలో ఆగుతాయన్నారు.

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల

శివ	- గుంటూరు
నాజ్ డీలక్స్	- గుంటూరు
ఆశా సినిమాస్	- తెనాలి
మోహన్	- చీరాల
శ్రీనివాస	- బాపట్ల

Contact: 7358331809

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
ఆఫీస్ అడ్రస్ : జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైను, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్) ప్రకారం పూర్వం **శ్రీరాం సిటి యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (SCUF)** అని పిలువబడే ప్రస్తుత **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ క్రింద పేర్కొన్న **ఋణగ్రహీతకు** క్రింద పేర్కొన్న బకాయి సొమ్ము చెల్లించవలసినదిగా క్రింద తెలిపిన తేదీన డిమాండు నోటీసు జారీచేసియున్నారు.

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.08-08-2026** న స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా :
1) సయ్యద్ వలి, తండ్రి: మస్తాన్, ఆర్/ఓ: డి.నెం. 18-7-18, పాత పోలీస్ వీధి, లాలాపేట, గుంటూరు జిల్లా -522003.
2) సయ్యద్ రేష్మా, భర్త: వలి, ఆర్/ఓ: డి.నెం. 18-7-18, పాత పోలీస్ వీధి, లాలాపేట, గుంటూరు జిల్లా -522003.
3) సయ్యద్ కాళేషా, తండ్రి: యసిన్ సాహేబ్, డి.నెం. 32-34-10/1, సుంకర వెంకటేశ్వరరావు వీధి, ఎస్ఆర్ఆర్ కాలేజీ, మాచవరం, విజయవాడ. కృష్ణా జిల్లా.
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము రూ.33,26,078/- (అక్షరాల ముప్పై మూడు లక్షల ఇరవై ఆరు వేల డబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే)
లోన్ అకౌంట్ నెంబరు : MANGLTF1607280006
డిమాండ్ నోటీసు తేది : 10-03-2026.

స్థిరాస్తుల వివరములు

మీలో సయ్యద్ రేష్మ పేరున గల ఆస్తి వివరములు: గుంటూరు జిల్లా, చేబ్రోలు సబ్ జిల్లా, వడ్లమూడి గ్రామ పంచాయితి ఏరియా, వడ్లమూడి గ్రామం, డి.నెం. 453/6 నందు య 0.77 సెంట్లు, డి.నెం. 453/9 నందు య 0.66 సెంట్లు, డి.నెం. 455/2 నందు య 1.81 సెంట్లు, డి.నెం. 455/3 నందు య 0.17 సెంట్లు మరియు డి.నెం. 455/4 నందు య 0.18 సెంట్లు, మొత్తం య 3.59 సెంట్లు భూమిలో డోర్ నెం. 1-110 సమీపంలోని 1వ బ్లాక్‌లో ఉన్న 184 చ.గ.ల లేదా 152.85 చ.మీ. ఖాళీ ఇంటి స్థలంకు సరిహద్దులు: **తూర్పు:** నడొకోటి నాగేంద్రమ్మ స్థలం - 65.0 అడుగులు, **దక్షిణం:** వాసిరెడ్డి నాగేశ్వరరావు స్థలం - 23.0 అడుగులు, **పడమర:** 5 అడుగులు వెడల్పు నడవ - 65.0 అడుగులు, **ఉత్తరం:** బజార్ - 28.0 అడుగులు. పైన పేర్కొన్న 184 చ.గ.లు లేదా 152.85 చ.మీ.ల విస్తీర్ణంలో ఖాళీ ఇంటి స్థలం మాత్రమే ఉంది. **(ఈ ఆస్తి చేబ్రోలు ఎస్.ఆర్.ఓ. నందలి దస్తావేజు నెం.1724/2013 కు సంబంధించినది).**

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా **(యస్‌యఫ్‌యల్)** అధీకృత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తరువాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుట గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

తేది : 08-08-2026
ప్రదేశం : గుంటూరు.
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా | పలకలూరు బ్రాంచి
చైతన్య స్కూల్ సమీపంలో, ప్రదీప్ హాస్పిటల్ వెనుక, పేరేచర్ల రోడ్, గుంటూరు-522009. ఈమెయిల్: DBPKUR@bankofbaroda.co.in, ఫోన్: 8977513921

స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం నోటీసు
అనుబంధం-IV-ఎ(రూల్ 8(6) & 9(1) చూడవలెను)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6) & 9(1) లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్ గారికి తనఖా / ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటర్) భౌతికంగా స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తిరిగి వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏది ఉన్నదో", "అది ఎలా ఉన్నదో అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" మరియు "సహాయం లేకుండా" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(లు)/ సెక్యూర్డ్ అస్సెట్స్/లు/ బకాయిలు/రిజర్వ్ ధర /ఈ-వేలం తేదీ & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

1 **ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: శ్రీమతి రవీంద్ర అను,** భర్త: శ్రీ రవీంద్ర ప్రభాకర్, డి.నెం. 9-6-34, 46-1-34, మోటుపల్లివారి వీధి, రైల్‌పేట, గుంటూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522001 మరియు **శ్రీమతి రవీంద్ర అను,** భర్త: శ్రీ ప్రభాకర్, డి.నెం: 387/ఎ, డోర్ నెం. 7-6-846/38, రాజీవ్ గాంధీ నగర్, 6/4 గుంటూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522002.
బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తం బకాయి: 31.05.2025 నాటికి రూ. 40,95,620.50/- (అక్షరాలా నలభై లక్షల తొంభై ఐదు వేల ఆరు వందల ఇరవై రూపాయలు మరియు యాభై పైసలు మాత్రమే) **+ 01.06.2025** నుండి వర్తించని వడ్డీ + ఇతర ఖర్చులు ఏవైనా ఉంటే, అవి పూర్తిగా వసూలయ్యే తేదీ వరకు చెల్లించవలసి ఉంటుంది.

స్థిరాస్తి యొక్క వివరములు
(శ్రీమతి రవీంద్ర అను, భర్త: శ్రీ రవీంద్ర ప్రభాకర్ గారి ద్వారా తనఖా పెట్టబడినది) గుంటూరు జిల్లా, గుంటూరు ఎస్.ఆర్.ఓ., గుంటూరు నగరపాలక సంస్థ ఏరియా, గుంటూరు సిటీ, డి.నెం: 387/ఎ, పాత అసెస్‌మెంట్ నెం. 46053-01, కొత్త అసెస్‌మెంట్ నెం. 51925, మరియు ప్రస్తుత అసెస్‌మెంట్ నెం. 1021051925, డి.నెం. 7-6-846/38 కలిగిన 147.0 చదరపు గజాలు లేదా 122.09 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ఇంటి స్థలంలో ఉన్న ఆర్.సి.సి రూఫ్ డాబా ఇల్లు. **హద్దులు: తూర్పు:** కాటం శ్రీనివాసరావు ఆస్తి - 49 అడుగులు, **పడమర:** బి. వాల్యా నాయక్ గారి ఆస్తి - 49 అడుగులు, **దక్షిణం:** రోడ్డు - 27 అడుగులు, **ఉత్తరం:** చిట్టిపోతుల వెంకటేశ్వరరావు గారి ఆస్తి - 27 అడుగులు. ఈ హద్దుల మధ్య ఉన్న 147 చదరపు గజాలు లేదా 122.09 చదరపు మీటర్ల ఇంటి స్థలం మరియు దానిలోని ఆర్.సి.సి రూఫ్ డాబా ఇల్లు మరియు దాని అన్ని సులభ హక్కులు.

రిజర్వు ధర: రూ. 37,79,200/- | ధరావత్తు: రూ. 3,77,920/- | బిడ్ పెంపుదల: రూ. 20,000/-

ఈ-వేలం తేది & సమయం: 08-09-2026, మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు
వేలం ముగిసే వరకు ప్రతి 3 నిమిషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: 01.09.2026 నుండి 07-09-2026, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు (ముందస్తు అపాయింట్‌మెంట్‌తో మాత్రమే)

అమ్మకం యొక్క పూర్తి నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క బ్యాంక్ వెబ్‌సైట్ లింక్: **https://bankofbaroda.bank.in/e-auction.htm** మరియు ఆన్‌లైన్ ఆక్షన్ పోర్టల్ **https://baanknet.com** నందు చూడగలరు. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 8977513921 నందు సంప్రదించవచ్చును.

ప్రదేశం: పలకలూరు, తేది: 10.08.2026 — అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

TMB తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్
గుంటూరు బ్రాంచి, డి.నెం.24-2-49, చాపరాలవారి వీధి, చుండూరు మ్యాన్షన్, పట్నంబజార్, గుంటూరు -522003, ఫోన్: 0863-2322871 (ఎం), 2222964 (సిఎ), 2322865 (ఇ), 2225370 (సబ్ ఎం), Email ID : guntur@tmbank.in, CIN: L65110TN1921PLC001908.

ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్సు, 2002లోని రూలు 8(6)&9(1)నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద బ్యాంక్‌కు తనఖాపుంచిన స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు)హామీదారు(లు)నుండి సెక్యూర్డ్ క్రెడిటర్ అనగా తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు శాఖకు ది.31-07-2026 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.270,02,63,430.31 పై॥ (అక్షరాల రెండు వందల డెబ్బై కోట్ల రెండు లక్షల అరవైమూడు వేల నాలుగు వందల ముప్పై రూపాయలు మరియు పైసలు ముప్పైఒక్కటి మాత్రము) తదుపరి వడ్డీ మరియు ఖర్చులు మొ॥నవి మొత్తమును రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచే స్థిరాస్తులను నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటర్, తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు శాఖకు ఋణగ్రహీత(లు): మెస్సర్స్ ఇదుపులపాడు కాటన్ మిల్స్ (ప్రైవేట్) లిమిటెడ్, హామీదారు(లు): శ్రీ కామేపల్లి బ్రహ్మానాయుడు, శ్రీ గోరంట్ల అంకమ్మ చౌదరి, శ్రీమతి గొట్టిపాటి ఝాన్సీ, శ్రీ గొట్టిపాటి రవి కుమార్, శ్రీమతి కామేపల్లి పద్మావతి, శ్రీ కామేపల్లి వీరనారాయణ, శ్రీమతి కామేపల్లి జ్యోతి, మరియు మెస్సర్స్ శ్రీ బాలాజి ట్రేడింగ్ కంపెనీ 1990, వారు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నదో" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" "తిరిగి వసూలు చేసుకునే హక్కు లేకుండా" అనే ప్రాతిపదికన ది.24-09-2026 న స్థిరాస్తులను విక్రయించబడును.

ఆస్తి నెం.1కు రిజర్వు ధర : రూ.6,31,00,000/- (అక్షరాల ఆరు కోట్ల ముప్పైఒక్క లక్షల రూపాయలు మాత్రము), **ధరావత్తు సొమ్ము : రూ.63,10,000/-** (అక్షరాల అరవై మూడు లక్షల పది వేల రూపాయలు మాత్రము).
ఆస్తి నెం.2కు రిజర్వు ధర : రూ.1,61,00,000/- (అక్షరాల ఒక కోటి అరవైఒక్క లక్షల రూపాయలు మాత్రము), **ధరావత్తు సొమ్ము : రూ.16,10,000/-** (అక్షరాల పదహారు లక్షల పది వేల రూపాయలు మాత్రము).
ఆస్తి నెం.3కు రిజర్వు ధర : రూ.3,60,00,000/- (అక్షరాల మూడు కోట్ల అరవై లక్షల రూపాయలు మాత్రము), **ధరావత్తు సొమ్ము : రూ.36,00,000/-** (అక్షరాల ముప్పైఆరు లక్షల రూపాయలు మాత్రము).
ఆస్తి నెం.4కు రిజర్వు ధర : రూ.1,28,00,000/- (అక్షరాల ఒక కోటి ఇరవై ఎనిమిది లక్షల రూపాయలు మాత్రము), **ధరావత్తు సొమ్ము : రూ.12,80,000/-** (అక్షరాల పన్నెండు లక్షల యనభై వేల రూపాయలు మాత్రము).

ఇ-వేలం వెబ్‌సైట్	https://sarfaesi.auctiontiger.net
రిజర్వు ధర	ఆస్తి నెం.1 కు రూ.6,31,00,000/- (అక్షరాల ఆరు కోట్ల ముప్పైఒక్క లక్షల రూపాయలు మాత్రము) ఆస్తి నెం.2 కు రూ.1,61,00,000/- (అక్షరాల ఒక కోటి అరవై ఒక్క లక్షల రూపాయలు మాత్రము) ఆస్తి నెం.3 కు రూ.3,60,00,000/- (అక్షరాల మూడు కోట్ల అరవై లక్షల రూపాయలు మాత్రము) ఆస్తి నెం.4 కు రూ.1,28,00,000/- (అక్షరాల ఒక కోటి ఇరవై ఎనిమిది లక్షల రూపాయలు మాత్రము)
ఇ-వేలం తేది మరియు సమయం	ఆస్తి నెం.1 కు ది.24-09-2026 ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు వేలం ముగిసే వరకు ప్రతి 5 ని॥ల ఆటో అపరిమిత పొడిగింపుతో ఆస్తి నెం.2 కు ది.24-09-2026 మ॥ 12.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు వేలం ముగిసే వరకు ప్రతి 5 ని॥ల ఆటో అపరిమిత పొడిగింపుతో ఆస్తి నెం.3 కు ది.24-09-2026 మ॥ 2.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు వేలం ముగిసే వరకు ప్రతి 5 ని॥ల ఆటో అపరిమిత పొడిగింపుతో ఆస్తి నెం.4 కు ది.24-09-2026 సా॥ 4.00 గం॥ల నుండి సా॥ 6.00 గం॥ల వరకు వేలం ముగిసే వరకు ప్రతి 5 ని॥ల ఆటో అపరిమిత పొడిగింపుతో
జమ చేయవలసిన ధరావత్తు	ఆస్తి నెం.1 కు రూ.63,10,000/- (అక్షరాల అరవై మూడు లక్షల పది వేల రూపాయలు మాత్రము) ఆస్తి నెం.2 కు రూ.16,10,000/- (అక్షరాల పదహారు లక్షల పది వేల రూపాయలు మాత్రము) ఆస్తి నెం.3 కు రూ.36,00,000/- (అక్షరాల ముప్పైఆరు లక్షల రూపాయలు మాత్రము) ఆస్తి నెం.4 కు రూ.12,80,000/- (అక్షరాల పన్నెండు లక్షల యనభై వేల రూపాయలు మాత్రము)
ధరావత్తుతో పాటు బిడ్ ఫారం సమర్పించుటకు చివరి తేది	బిడ్ ఫారంతో పాటు **Tamilnad Mercantile Bank Ltd,** పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్ ది.23-09-2026 సా॥ 4:30 గం॥ల లోపు సమర్పించవలెను.
ధరావత్తుతో పాటు బిడ్ ఫారం సమర్పించు స్థలం	అధీకృత అధికారి, తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, పట్నంబజార్, గుంటూరు శాఖ, Email id:- guntur@tmbank.in, మొబైల్ : 9866536667.
బిడ్ పెంపుదల	రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం.1 : గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మునిసిపాలిటి, సాంబశివనగర్ ఎక్స్‌టెన్షన్, చెరువురోడ్డు, బ్లాక్ నెం.2, పురుషోత్తపట్నం డి.నెం.166/1సి & 166/3 నందు మొత్తం ఎ.0.84 సెంట్లు (లేదా) 4065.60 చ॥గ॥ల విస్తీర్ణములో **శ్రీమతి కె.పద్మావతి పేరున 0.42 సెంట్ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీస్థలము మరియు శ్రీ కె.బ్రహ్మానాయుడు, శ్రీమతి కె.పద్మావతి, శ్రీమతి కె.ఝాన్సి మరియు శ్రీమతి కె.జ్యోతి (శ్రీ కె.సుబ్బారావు గారి చట్టబద్ధమైన వారసులు) పేరున 0.42 సెంట్ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు** సంబంధించి న్యాయసమ్మతంగా తనఖాపుంచబడిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** కేతినేని ప్రసాద్ మరియు ఇతరుల యొక్క భూమి, **దక్షిణం :** గడగొట్టు రజిని యొక్క భూమి. **పడమర:** శ్రీమతి కోమలాదేవి యొక్క భూమి ఆస్తి, **ఉత్తరం:** మునిసిపల్ రోడ్డు. **దీనికి హద్దులు : తూర్పు :** కమలాదేవి యొక్క ఆస్తి, **దక్షిణం :** గడగొట్టు వెంకటసుబ్బయ్య యొక్క ఆస్తి. **పడమర:** ఆంజనేయస్వామి ఇనామ్ యొక్క ఆస్తి, **ఉత్తరం:** మునిసిపల్ రోడ్డు.

ఆస్తి నెం.2 : గుంటూరు జిల్లా, చిలకలూరిపేట, పండరీపురం, డి.నెం.128 నందు **శ్రీ కె. బ్రహ్మానాయుడు, శ్రీమతి కె. పద్మావతి, శ్రీమతి కె. ఝాన్సీ మరియు శ్రీమతి కె. జ్యోతి (శ్రీమతి కె. వీరమ్మ(లేటు) యొక్క చట్టబద్ధమైన వారసులు) లకు చెందిన 484 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలమునకు** సంబంధించి న్యాయసమ్మతంగా తనఖావుంచబడిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు :** ఐ.టి.సి. లిమిటెడ్., (ఐ.యల్.టి.డి. డివిజన్) యొక్క ఆస్తి, **పడమర:** మునిసిపల్ రోడ్, **ఉత్తరం:** ఆరె అంజమ్మ అమ్మిన స్థలము ఆస్తి, **దక్షిణం :** ఆలా దాసునారాయణ యొక్క ఆస్తి.

ఆస్తి నెం.3 : గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మునిసిపాలిటి, బ్లాక్ నెం.5, డోర్ నెం.5-219, పురుషోత్తపట్నం డి.నెం.93/ఎ1 నందలి **శ్రీమతి కె.పద్మావతి, శ్రీ కె.బ్రహ్మానాయుడు, శ్రీమతి గొట్టిపాటి ఝాన్సీ మరియు శ్రీమతి కామేపల్లి జ్యోతి (శ్రీ కామేపల్లి సుబ్బారావు గారి చట్టబద్ధమైన వారసులు) పేరున 1160.00 చ॥గ॥లు(దస్తావేజు ప్రకారం 1452.00 చ॥గ॥లు, రోడ్డు వెడల్పు కొరకు 290.00) విస్తీర్ణము అందులోని 8015 చ॥అ॥లలో** గల ఎసి షీట్ షెడ్‌కు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖావుంచబడిన యావదాస్తి. **దీనికి హద్దులు: ఉత్తరం:** పొలిశెట్టి సోమసుందరంకు చెందిన ఆస్తి, **దక్షిణం :** కొనుగోలుదారుకు చెందిన మిగిలిన ఆస్తి, **తూర్పు :** దాసరి సుబ్బాయమ్మకు చెందిన ఖాళీ స్థలం, **పడమర:** అమ్మకముదారులకు చెందిన మిగిలిన ఆస్తి.

ఆస్తి నెం.4 : గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మునిసిపాలిటి, బ్లాక్ నెం.5, డోర్ నెం.5/342, పురుషోత్తపట్నం డి.నెం.93/ఎ1 నందలి **శ్రీమతి కె.పద్మావతి, శ్రీ కె.బ్రహ్మానాయుడు, శ్రీమతి గొట్టిపాటి ఝాన్సీ మరియు శ్రీమతి కామేపల్లి జ్యోతి (శ్రీమతి కామేపల్లి వీరమ్మ గారి చట్టబద్ధమైన వారసులు) పేరున 484.00 చ॥గ॥ల విస్తీర్ణముగల నివాస ఖాళీస్థలమునకు** సంబంధించి న్యాయసమ్మతంగా తనఖావుంచబడిన యావదాస్తి. **దీనికి హద్దులు: ఉత్తరం:** వేములకొండ వెంకటేశ్వర్లు మరియు ఇతరులకు చెందిన స్థలం, **దక్షిణం :** గుదిబండ్ల బ్రహ్మయ్య మరియు ఇతరులకు చెందిన స్థలం, **తూర్పు :** బజార్ రోడ్డు, **పడమర:** కంభంపాటి నాగేశ్వరరావు మరియు ఇతరులకు చెందిన స్థలం.

Note: 1) అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్ (www.tmb.bank.in) నందు సందర్శించండి. 2) అమ్మకపు నోటీసును వెబ్‌సైట్ (www.tmb.bank.in) లో కూడా అప్‌లోడ్/ ప్రచురిస్తారు. వేలం నియమనిబంధలు మరియు షరతుల కోసం మా వెబ్‌సైట్ www.tmb.bank.in / గుంటూరు బ్రాంచ్‌ను సందర్శించగలరు.

Note: 1) ఇ-వేలంలో పాల్గొనడానికి సంబంధించిన బిడ్ ఫారం వెబ్‌సైట్ : https://sarfaesi.auctiontiger.net లో అందుబాటులో కలదు. 2) బిడ్డర్లు సమర్ధ అధికారం ద్వారా జారీ చేయబడిన చెల్లుబాటు అయ్యే డిజిటల్ సంతకం సర్టిఫికేట్ మరియు చెల్లుబాటు అయ్యే ఇ మెయిల్ ఐడిని కలిగి ఉండాలి (ఇతర సంబంధిత సమాచారం మరియు ఐడి & పాస్‌వర్డ్ కేటాయింపు కోసం బిడ్డింగ్ చేయాలనుకునే వారికి ఇమెయిల్ ఐడి అత్యంత అవసరం). ఇ-వేలంలో పాల్గొనడానికి 9722778828, 079 35022145/149/182 ను సంప్రదించగలరు.

స్థలం : గుంటూరు, తేది : 10-08-2026. సం/- అధీకృత అధికారి, తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు శాఖ.

Scanned with OKEN Scanner